GOVERNMENT ORIENTAL MANUSCRIPT LIBRARY
INDEXING FOR TELUGU MANUSCRIPT

Sl.	Particulars	Details
1	Language	TELUGU
2	Material	Paper Mss.
3	Bundle Number	TEL B 0796
4	Work Number	R 2608
5	Page No (From... To)	1 to 12
6	Name of the Work	RAMATARAKA NAMA SATAKAMU
7	Subject	RAMATARAKA

రామతారకనామశతకము.

Rāmatārakanāma śatakamu.

Restored from the library Ms. D. No 3166
in the year 1966.

Copied by
T. Sreedhara Murthy
Telugu Pandit.

శ్రీరామ.   శుభమస్తు.

..రామ తారక నామ శతకము..

కం. శ్రీమద్భానుకులేశ్వర!
సామజపరిపాల! నీలజలదసమానా!
శ్యామ! నిరంతరవిభవా- 1
ఢ్యామ! పరంధామ! రామ! తారకనామా!

సమరాశ్విభీమా! ఘుమఘుమ
సుమనోవరదామ! వినుతసోమ! మహావి
క్రమభూమ! భానువంశా-
త్తమ! రామ! గుణాభిరామ! తారకనామా! 2

సుఖసార్వభౌమ! కలుషౌ-
జ్వరపాప విరామ! నిందుమ జపహోమవశీ
కరనేమ మంత్ర తంత్రా-
తుర నిందుమ గుణాభిరామ! తారకనామా! 3

గతకామ హేమ మకుటా-
న్వితధామ రమాలలామ నవరత్న సమం
చిత దివ్యధామ రఘుసం
తతి సాగర సోమ! రామ! తారకనామా! 4

గుణధామ! సర్వశుభల-
క్షణాంతరామ! విరోధి విజయ సంగ్రామ! మరు-
ద్గణ హేమ మకుటధృత దం-
ధణ వలయుక్షేమ! రామ! తారకనామా!

పరమానందవినోద-
స్థిరమానసమునులకైనఁ దెలియరాదు నీ బం-
ధురమౌను తెలియఁగ నిఁక నా
తరమా! పరమాత్మా! రామ! తారకనామా! 6

నిను మాన లేనీశ్వరా! యను
నను మానసము లేక తలఁపు నలసట పెట్టనే
ఘనమా! తనయుని తా దం-
ధనమా! వనమాలీ! రామ! తారకనామా! 7

దోసిలి యొగ్గుక నేఁ బర
దేశీ వలెనే వేఁడుకొన్న దీనజనేశా!
వాసిగఁ బ్రోవవదేమొకో!
దాసునిగా నేమొ! రామ! తారకనామా! 8

ఇంత తప్పటుండి యెూ భగ-
వంతా! నిగమాంత! కీర్తిమంతా! యనుచునే
ఎంతో మ్రొక్కిన నా వృ-
త్తాంతము వినవేమి! రామ! తారకనామా! 9

నా కాలఁ దిర్తైన దీనుల-
నేకుల నీ కరుణవల్ల నిహపరలోక-
ప్రాకటులైరని వేఁకను
దా కాని నను డింతు రామ! తారకనామా! 10

కులగిరులవంటి పాతక-
ములనైన నిమిషమాత్రమున నీదు కథా-
కులిశాయుధమునఁ దుమురై
తలకాని పోకున్నె! రామ! తారకనామా! 11

ఏమేమి ఘోరకృత్యము
లా మిక చేఁ జేసినానా! యని తప్పులుగా
నీ మదిఁ బెట్టక సైచవె!
దామోదర! శౌరి! రామ! తారకనామా! 12

ఏ విపత్ తప్పుఁ బాపముఁ
గావించిన నీదు కరుణ గల్గినవారునే
జీవన్ముక్తులు సౌదురు
లావలమై పదవి రామ! తారకనామా! 13

ఇంచుక నా విరాదఁ గటా-
క్షించవు నే నేమి సేతు నిఁక నెవ్వఁడు ర-
క్షించును కరుణామృత సము-
దంచితుఁడై నన్నుఁ గావు తారకనామా! 14

నేమించి సేయు పాపము
నేమించుక పరసువేది నించుక సోకనే
హేమించి యినుము, నారులకుఁ
దా మించఁగ లేదె! రామ! తారకనామా!

జ్ఞానము పరిపోషిత స
న్మానము విజయానవధాన మతులితవరసో-
పానము పతితపావన సు-
స్థానము నీ మహిమ రామ! తారక నామా! 16

తనంతనా! రమ్మని పిలువవ్వ
వినంశ్రీ సుతంతనా! నిన్ను వినుతించిన మ-
న్నన నేల తేదా! దశరథ-
తనయా! వినంతున్నాభిరామ! తారక నామా! 17

పేంత్రం బహు జన్మాదుల
చాంత్రంబుల చూసి మనవి చేకొనవంతన్నా!
గుంతాతి నతిపచేసిన
తంత్రీ! గుణధామ! రామ! తారక నామా! 18

నీ పాదంబులగము దప్పగ
నాపెవ్వరు లేరు మమ్ము నాతంచాటకునే
జాపేల చేసెదవు దరి-
దాపుగ నిటు రమ్ము! రామ! తారక నామా! 19

సారము సంసారార్ణవ
తీరము నిరాధారమఖిల దేవులకును వి-
స్తారము మునిగణాత్ములకా-
ధారము నీ ప్రేమ రామ! తారక నామా! 20.

కన్నడ సేంతుక వే మారి!
పన్నగపతితల్పా! పతితపావన! శరణా-
పన్న శరణ్యాఖిల వి
ద్వన్నుత! సుగుణాభిరామ! తారక నామా! 21

భావలంబున బతితుల
బావనులగ జేయగల్గు పరమేశ్వర! న-
న్నేవేళ బ్రావవే! భవ
దావఘనస్తవ! రామ! తారక నామా! 22.

క్ష్మా భంగు రాంగము నకై
మహాశిమంత్రక్రియలవిరాడ మమతేటికి! ని-
న్నణువంత దలచి శాశ్వత
తనువొందగ రాదే! రామ! తారక నామా! 23

శ్వపచునకైనను నీ చర-
ణ పరాగము సోకినంత నప్పుడే శీలం
బపరిమితంబుగ గల్గును
దపనకులాబ్ధామ! రామ! తారక నామా! 24

* See pages for verses 25 and 26.

జలచరమై సోమకు తాన్
జలమున బారదోలి తునిమి చతురాస్యునికిన్
లాలించదువులెచ్చి యిచ్చితివే!
దళితపద్మాక్ష! రామ! తారక నామా! 27

పాలసముద్రముఁ జిలుక సు
రాళి చవిదెల్ప జంతువు లలరఁగ వారిన్
జాలింప లేదె! త్రిజగ-
త్పాలన గత కామ! రామ! తారకనామా! 28

దంతాగ్రంబున భూతల
మంతా నిల నెత్తి జనుల కందఱకిని ధా-
మంతముఁ జూపితి వౌర! ని-
తాంత బలాన్ష్టావ! రామ! తారకనామా! 29

పెను సుకుట కంబమునఁ బు
ట్టి నిలాన హిరణ్యకశిపు నణఁచి తనికుమా-
రుని బ్రోచి ఖేచరులచే-
తను బూజలుగొన్న రామ! తారకనామా! 30

బలిచే దానముఁ గాని భూ-
తలము వింతుత్రులము గాలిచి తద్బలి నిరసా-
తలమున కనుపవె! స్వర్గ-
స్థల మింద్రున కలర రామ! తారకనామా! 31

ఘనుఁడగు కృతవీర్య తనూ-
జుని కరములు నఱికి సకలసూరిజనంబుల
వినుతింపఁ గీర్తిఁ గైకొని
తనరితివో పరశురామ! తారకనామా! 32

అసమాన బలపరాక్రమ
దశముఖునిం ద్రుంచి దివిజతతులను మునిమా-
నసములు రంజిలఁ జేసిన
దశరథ గర్భాబ్ధి సోమ! తారకనామా! 33

హాలమున బలమున ఛలమున
నలవడ నల ముష్టికాసురాధము ననలాఁ
జాలింతుగఁ జేసిన విలస-
ద్బలరామ! వికుంఠధామ! తారకనామా! 34

అతులిత దనుజస్త్రీ సు-
వ్రతములనుం జెఱిపి ఖచరవర్గంబుల నూ-
ర్జితముగఁ బ్రోచిన మహిమా-
ఛత బౌద్ధ! గుణాభిరామ! తారకనామా! 35

కలికావతార మెల్లన
బలవిడి నెత్రవిబు ధర్మభంజనులగు మ్లే-
చ్ఛులను వధియించి నీరజ-
దళనేత్ర! సుధామ! రామ! తారకనామా! 36

కానప్రేల కొండ నిలనె-
త్తను పమ కరుణాసమేతుఁడై ప్రోవవె! గో-
గణముల వసుదేవునికిని
దనంతుఁడ! పరమాత్మ! రామ! తారకనామా! 37

దశవేషంబుల నేకా-
దశరుద్రుల పొగడ నెగడు తావకమహిమతే
దశరథునింటను వెలసిన
దశవక్త్రవిరామ! రామ! తారకనామా! 38

మంతు విశ్వకర్మ నిర్మిత
మంతువై భయమువై సముద్ర మధ్యలంతువై
జలమైన లంక గెలువవె!
దలు నమరులఁ బ్రోవ రామ! తారకనామా! 39

See next page for the verse no. 40.

తరివై భవజలధికి శ్రీ
హరివై సకలప్రపంచ మలరింప దయా-
రఘురివై విరివై ముక్తికి
దరివై యున్నావు రామ! తారకనామా! 41

స్థిరమై పరమై శోభన-
కరమై భరమై భవాది కల్మష హరమై
వరమై పరిపాలిత సం-
దరమై యున్నావు రామ! తారకనామా! 42

గుణమై భవరోగనివా-
రణమై సురపతిని హృదయరంజన శుభల-
క్షణమై జంతుచ్ఛేదం
ధనమై యున్నావు రామ తారకనామ. 43.

~~దశవేషంబుల నేకా-~~
~~దశరుద్రుల పొగడ నెగడు తావక మహిమతే~~
~~దశరథునింటను వెలసిన~~
ఇది 8వ పుటలోని పద్యము.
ఉరమై సచరాచరముల
కిరవై యురమైన జనుల కిహపరసుఖమ్మా
దరమై మునులకు నిర్జర
తరువై యున్నావు రామ! ~~దశరథ~~ తారకనామా! 40

క్రిందివి రెండును నైదవపుటలోనివి.

ఎన్న వలదన్న నామెంత
నెన్నపరాధములు నున్న నీ దాసునిగా
నన్నేల వింకను విలస
త్పన్నగవరతల్ప! రామ! తారకనామా! 25

సాగిల మ్రొక్కుచు నీ భవ-
సాగరమే నీదలేక శరణాగతుడై
దాగితి నీ మరుగున నే
దాగను మనసంతెన్న రామ! తారకనామా! 26.

ఘనమై యిహపర సుఖసా-
ధనమై నెఱిపేదలకును ధనమై మునిజీ-
వనమై త్రిభువనజనవం-
దనమై యున్నావు రామ! తారకనామా! 44

తపమై యోగీంద్రులకును
జపమై విషకంధరునకు శరణాగతమం-
టపమై యుపమై సురపా-
దపమై యున్నావు రామ! తారకనామా! 45

కావై కలుషపిశాచికి
త్రోవై మోక్షాని కఖిలదుఃఖాంబుధికి నే
రేవై, బ్రహ్మాదులకును
ఠావై యున్నావు రామ! తారకనామా! 46.

సతతమై సజ్జనులకు సు-
వ్రతమై మతమై కవీంద్రవర్ణితమై స-
న్నుతమై షణ్మతముల కా-
తతమై యున్నావు రామ! తారకనామా! 47

సమమై జీవులయెడ సం-
భ్రమమై క్రమమై త్రిలోకపావనచరితా
గమమై యమమై శమమై
దమమై యున్నావు రామ! తారకనామా! 48

పతివై భువనంబులకును
గతివై కృతివై సమస్తకవిపుంగవస-
న్నుతివై ధృతివై రఘుసం-
తతివై యున్నావు రామ! తారకనామా! 49

తేటవై నేటవై మాటకు
వేటవై తోటవై ప్రపంచవిభవంబుల క-
వ్వటవై రాజ్యవివేక-
ఘటవై యున్నావు రామ! తారకనామా! 50

నటమై జనరంజన చ-
న్నంటమై జటమై సమస్తమంత్రాదంటమై
త్రిటమై తేజోమయము సము-
దటమై యున్నావు రామ! తారకనామా! 51

ఉనమై శుకశౌనకస-
న్మనమై నిజదాసనివహమానసమునకునే
చనమై విలసతారక
తనమై యున్నావు రామ! తారకనామా! 52

తాడై పరహంసలకును
నీడై జననాదిదురితనీరధి గడవన్
వాడై జీవులకును బస
తాడై యున్నావు రామ! తారకనామా! 53

ముదమై జంతువులకు నా
స్పదమై విషంతాది ఘోర పాపానల నీ
రదమై పదమైన వింతు
త్పదమై యతు నొప్పు రామ! తారకనామా! 54

దిటమై వేంతుము ఖంబుల
పటమై గగనార్ధ్వ సతల వాతానిల వి-
స్ఫుటమై పరతత్త్వ జంతిగా-
ఘటమై యతు నొప్పు రామ! తారకనామా! 55

బలమై నిగమాగమ సం-
కులమై జలజాప్త దీప్త కులమై నిశ్చం-
చలమై మమానేంతు గుణా
స్థలమై యతు నొప్పు రామ! తారకనామా! 56

దీపము సుజ్ఞానంబున-
కౌపము జన వినాసములకు ననుకాంధకవై.
స్వీపము పరివర్ధిత సం-
తాపము నే మాపివ రామ! తారకనామా! 57

వినవేమి! మనవి, గాచెద
ననవేమి! నిరంతరంబు నను భటునిగఁ జే-
కొనవేమి! వేఁడెదం గల
దనవేమి! వరంబు రామ! తారకనామా! 58

శరణాగత వజ్ర పంజర ?
శరణార్థినిఁ గావు మనుచు సతతము వేఁడన్
కరుణింప వేమొకో! నా
దరి బెమరిక విగాఢ రామ! తారకనామా! 59.

మంత్రము భవ భూతములకు
యంత్రము భువనస్వతంత్ర మువంతువములకునే
జంత్రములనఁ బరగెను నీ
తంత్రము సుగుణాధామ! రామ! తారకనామా! 60

ఘాతకులైన దురంత కి-
రాతకులైనం దురాత్ములైనను బహుశా,
పాతకులైనను బ్రోచే
దాతవు నీవంటన్! రామ! తారకనామా! 61

పాటించకు నాదు నేరము
పోటించకు దురితములను మొదములరఁగ నీ
చాటించుక చూపి భవనది
దాటించఁ గదయ్యా! రామ! తారకనామా! 62

కడలేని జన్మ జడనిధిఁ
గడపను నీ భార మనుచుఁ గడు భంగుపడి నే
నుడుగులమైఁ బడి వెఱ్ఱికిఁగనఁ
దడవేమి! సుగుణాభిరామ! తారకనామా! 63.

నీవంత నిలిచివేఁడెదే
నావంత కటాక్ష్యము నిచి నను నమ్మినవి
దానవంతుఁ డనుచుఁ బ్రోవవే!
ధావంతము దాలఁగ రామ! తారకనామా! 64

దుర్వాద ఘోరదానవ
గర్వంబు లణంచి మించి కరుణను జగములే.
నిర్వాహ పఱచవే! గం
ధర్వులు నుతిసేంతు రామ! తారకనామా! 65

దుర్గతు లగు నగనవిష-
ద్వర్గములం జరుగనీదు వరమంత్ర జపా
నర్గళ మెఱుఁగ మతి యుం
తర్గతముగఁ బరగు రామ! తారకనామా! 66

నీవే దిక్కని నమ్మితి
రావే! పరమేశ! లోకరక్షక! వరముతే
ఈవే! మునిమానసముల
తావే సతమైన రామ! తారకనామా! 67

సేవించి నీదుపూజలు
గావించి పరాత్పరంబు గనుఁగొన మదిలో
భావించితి నీ పదమ్ముల
తావించుక చూపు రామ! తారకనామా! 68

హంసధ్వజముఖ సురపతి
హంసప్రుత యక్షకిన్నరానన సరితో
త్రంస ద్విభసుత పరవి-
ధ్వంసద్విజ తల్పక్షు! రామ! తారకనామా! 69

(ఢన)
నీనందనుజ్ఞి గావఁగ-
దే! నందకుమార! యునిన దినదినము సఖం-
డానంద విభవ మందుదురు
తామందరెఱుంగ రామ! తారకనామా! 70

శ్రీ మించు జడునికైనను
నీ మంచితనంబు గలిగెనే నపుడాక ము
రా మించుకైన తేకను
తామించుఁ గదయ్య రామ! తారకనామా! 71

కంజదంతు నాంబునా సుత
రంజన! మ్మునిపుంజ కుంజరావన! రక్షో-
భంజన! మంజుల చిన్మే-
త్రాంజన! గుణధామ! రామ! తారకనామా! 72

రక్షకయనఁ బదునాలుగు
లక్షలయా జీవరాసులను రక్షించే
దాక్షిణ్యము మఱచితో! ప్ర-
త్యక్షము గావేమి! రామ! తారకనామా! 73.

ఇహపరసాధక మగు నీ
బహుతర నామామృతంబు పానము సేయక
మహిమ నెఱుగ నగూర్చి నా మది
తహతహలం బాపు రామ! తారకనామా! 74

కుమ్మరసానలు దిరిగిన
సమ్మతిగాఁ దిరిగి మనసు స్థైర్యమైనను దా
నెమ్మది కుదురదు నీ పా-
దపద్మాటు గనవచ్చు రామ! తారకనామా! 75

చపలాత్ముఁడనుచు మదిలోఁ
గృప చూడ కుపేక్ష చేసి కేరధుగ నీ
విపు డుంటే నెవరిఁక నా
తపములరఁగఁ బ్రోవ! రామ! తారకనామా! 76

చెండెత్తినట్లు పశుపతి
కొండెత్తిన గర్వమునను గానకాని బహుశా
వెండెత్తిన రావణుపై
దండెత్తితి వీర! రామ! తారకనామా! 77

దండంబు చండతర కో-
దండధరోద్దండ దండధర కిం
కర దుర్దండన పడ తేనని నీ
దండ వసించెదను రామ! తారకనామా! 78

ఏ మంత్రమహిమచే ఓ
నామములా నట్టి జంతు నవరస కవితా
స్తోమమున రామచరితా
ద్దామముఁ గావించ రామ! తారకనామా! 79

కొండలు నెవ్వని మహిమో
ద్దండ విశేషమున ఘోరతర వారిధిపై
చెండువలెఁ దేలె వానర-
తండములకు దండ రామ! తారకనామా! 80

కట్టిడి పొఱ్ఱబ్బముచే
గొట్టె స్నైడఁబాపి భక్తి గులరఁగ నమఁజే
పట్టి విచారము తెగిపెఁ
గొట్టెదవా నెఱుఁగఁగ రామ! తారకనామా! 81

పండిత సురరక్షక స
న్మండిత నవరత్న మకుట మహనీయ కళా
ఖండిత తేజమయ పరి-
దండిత రిపుదండ రామ! తారకనామా! 82

బలమోహపు సంసారము
వలవలెఁ జైఁబడ్డను విని వలెఁ దరిఁ జేర్చి నీ
నెలవెట్లు గందు నాఁడొడఁ
దలఁపఁగదే! కరుణా రామ! తారకనామా. 83.

చెప్ప నగణ్యము నాంతెంత
తప్పులు నేరములు గలవు తనంతులు చేసే.
తప్పొప్పు తంత్రీ సైచిన
తప్పులు గావంతున్న! రామ! తారకనామా! 84

చేసిన నేరము జనకుండు
తా నెన్ కోర్చకను నెవరు తగు మన్ననచే
వాసిగ బ్రోతువు . . .
దాసునిగా నన్ను రామ! తారకనామా! 85

కోదండ నిపుణ విప్రుల
వేదండ విశేష నిన్ను వినుతించిన వా
రా దండధరుని చేత ని-
లా దండ(ము) పడరు రామ! తారకనామా! 86.

నీదండ నిలచి నే జంతు
వేదండ సమానంతాన వేణిని మందిచె
పూదండ లనంగ నా కవి-
తా దండక మిత్తు రామ! తారకనామా! 87

తండోప తండములుగా
డిండిరము తెగసి దిగిసి తీకాను ప్రళయో
ద్దండ సముద్రుని దెప్పుండు
దండించె దయాబ్ధి రామ! తారకనామా! 88

చెండవతె నను బా గద్ధరి ము(?)
కొండవతె న్వచ్చింతున్న కారిక నేంతుం
దుండవతెంగాక కపిచే
దండవతెనే తెగదె రామ! తారకనామా! 89

పండువతె తపములను గల-
కండవతె నీదు మధుర కథ తెన్నచుండా
నుండవతె ముక్తి సతి మెత
దండవతె న్నరుండు రామ! తారకనామా! 90

అంబర తటినీ జనితా-
డంబర పాదాంబుజాత డంబిత శేఖరా
శంబరరిపు సుత ధృతపే-
తాంబర సుధాధామ! రామ! తారకనామా! 91

జననాబ్ధి పోత కల్మష-
ఘన తరజీమూత వాత కంజాతవిలో-
చన లోక భూత బలి బం-
ధన భక్త సమేత రామ! తారకనామా! 92

నవమోహనాంగ పండిత
కవి హృదంతరాంబుజాత భృంగ! గంగాధర బాం-
ధవ మహానిసంగ ధరణీ
ధవ మంగళనామ రామ! తారకనామా. 93.

పరమేష్ఠికైన నిర్జర-
వర మేదిని నదులకైన వశమునటరుదౌ
పరమేశ! నీదు మహిమలు
తరమే! నరు తెన్న రామ! తారకనామా! 94

వేదాంత సారమగు నీ
పాదాంతము లరయ శిరము ప్రణమిల్లద బి-
న్నాదాంత మలరుటకు నీ
వాదాంత మహాబ్ధి రామ! తారకనామా! 95

విశరము వేసి నెలపును
జేసి పురంబులను శివుడు సొంపున సురులా
కాశమున నుండి నీ నిజ
దాసులగా జూపద రామ! తారకనామా! 96

కామక్రోధము మదిలో
నేమరక . . . పోనె నిమసంబైనవే
నీ వినోద భక్తి నిలువదు
దామోదర! శౌరి! రామ! తారకనామా! 97

చరణాకాశనదీ వి-
స్ఫురణా మరణాంత్య వృత్తాన్ భూత విధూత
స్మరణానుకూలమంత్రా!
ధరణీశ! గుణాబ్ధి రామ! తారకనామా! 98

శ్రితమానసాబ్జమధుప సు
వ్రతమా శ్రుతమా యదేమి మృతమాజన స-
మ్మతమా వేదము నృపుసం
తతమాత్మ దలంప రామ! తారకనామా! 99.

కృతయోగీంద్రుల గావను
చతురత యోగాగతతుల సంరక్షిత జా
గృతయో నావినోద దయో
ధృతి యిట రాదేమి రామ! తారకనామా! 100

వికట . . . ర విహార
ప్రకట సుర భాసురాంగ ఖంగకృపాసా
రకటాక్ష వీక్ష పగవల
దకట! నావినోద రామ! తారకనామా! 101

కొలిచితి నీదాసుడనై
నిలిచితి దేహాంతమంచు నిను సేవింపనే
వలచితి పలుమాటికి నిను
దలచితి కరుణించు రామ! తారకనామా! 102.

రాముడు తల్లియు దండ్రియు
రాముడు బంధుండు సఖుడు రాముడు గురుడునే
రాముడు మాకును నిష్టుడు
రాముడు రక్షించు మమ్ము రాత్రియు బవలునే. 103.

— సంపూర్ణము —

కథఁపట్టిరత్నాకర సందర్భమి:-

సీ. గ్రాహంబుచేఁ జిక్కి కడు దప్పి మొఱపెట్టు
గజరాజు నాపద గడపినావు.
తండ్రి బాధల నొంది తన మిమ్ముఁ దలఁచినఁ
గరుణతోఁ బ్రహ్లాదుఁ గాచినావు

. . . .

. . . . రాజ్యమిచ్చినావు
కట్టినపుట్టంబుఁ గౌరవు లూడువంగఁ
బాంచాలి దురవస్థఁ బాపినావు.

తే. గనుక శరణంబు వేఁడెదఁ గమలనయన!
అభయదానంబుఁ గృపసేయు శుభగచరిత!
శ్రీమానినాథ! మాధవ! శ్రీయనంత
పద్మనాభ! దయానిధి పరమపురుష!

సీ. వజ్రాలపిడివంక వయ్యారమునఁ జెక్కి
పైటాణి పాలవతే పైనఁ గప్పి
పచ్చలకడియాలు నమలే బాహుగాఁ దొంచి
మెఱపైన హారములే మెడను జొప్పి
శంఖచక్రములను చేఁదాల్చి సంధించి
గరుడవాహనమెక్కి ఘనత మెఱసి
పాదపాదలందుండు వనితలుఁ బురుషులు
రక్షింపవే! రంగ! రంగ! యనుచు

తే. విడిది చేసితా వైకాళ్ళమండపమున
కరుణ జనులను బ్రోవుచు ఘనత మీఱ
రాజసంబునఁ గాలువుండె రంగవిభుఁడు
సకలజనులకు నిష్టార్థసుమతులొసఁగ